


బుధవారం 18 జూన్ 2025 పేజీలు : 10

# బిల్లు ఆమోదం తర్వాతే ఎన్నికలు



- బిసి లకు 42 శాతం ఇవ్వకుండా కాంగ్రెస్ కుట్ర
- జులై 7 రాష్ట్ర వ్యాప్తంగా రైలు రోకో
- బిసి బిల్లు కోసం రఘు నందన్ రావు చేసిందేమిటి..
- మెదక్ రౌండ్ టేబుల్ సమావేశంలో
- ఎమ్మెల్సి కల్వకుంట్ల కవిత పిలుపు

# పేదల విద్యాభివృద్ధికి రిలయబుల్ ట్రస్ట్ సహకారం



నిరుపేద అనాథ పిల్లల విద్యాభివృద్ధికి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు రిలయబుల్ ట్రస్టు చేస్తున్న సేవ అభినందనీయమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ వి. ఆనంద్ తెలిపారు. సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలం ఎల్లాయిగూడలోని విజయలక్ష్మి మెమోరియల్ స్టోన్ బ్రిడ్జి స్కూల్ లో ఆశ్రయం పొందుతున్న 250 మంది విద్యార్థుల పోషణకు , విద్యాభ్యాసానికి రిలయబుల్ ట్రస్ట్ ద్వారా సమకూర్చిన రూ. ఆరు లక్షల విలువైన నిత్యవసర సరుకులు, పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు ఆట వస్తువులు, ఫ్యాన్లు దుస్తులు కుర్చీలు కార్పెట్లు తువాళ్లు తదితర వస్తువులను ఆయన చేతుల మీదుగా అందజేశారు.

2

# అన్నదాతకు 'భరోసా'



జిల్లాలో కొత్తగా 6,558 మంది రైతులు
సకాలంలో పెట్టుబడి సాయం విడుదల చేసిన ప్రభుత్వం



మెదక్

వానాకాలం సీజన్ ప్రారంభంలోనే పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారండబ్బులు విడుదల చేసింది. ఈనెలాఖరులోగా అందరి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నట్లు తెలిపింది. గత యాసంగిలో ఆలస్యంగా రైతు భరోసా ఇవ్వడంతో పెట్టుబడి కోసం అన్నదాతలు ఇబ్బంది పడ్డారు. జిల్లావ్యాప్తంగా 2,96,983 మంది రైతులు ఉండగా, సుమారు 4 లక్షల ఎకరాల సాగు భూములు ఉన్నాయి. వాటిలో ఏటా 3.90 లక్షల ఎకరాల వరకు వివిధ రకాల పంటలను సాగుచేస్తున్నారు. కాగా ఈ వానాకాలం సీజన్‌లో 3.50 లక్షల ఎక రాల్లో పంటలు సాగవుతాయని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. గత యాసంగి సీజన్‌లో 2,65,629 మంది రైతులకు ప్రభుత్వం రూ. 213.63 కోట్ల పెట్టుబడి సాయం అందించింది. గత రబీతో పోల్చుకుంటే జిల్లాలో 6,558 మంది - మిగతా2లో



# బీమా కంపెనీల టెండర్లను వెంటనే రద్దు చేయాలి




# రైతు సంక్షేమం కాంగ్రెస్‌తో సాధ్యం

కాంగ్రెస్ యూత్ రాష్ట్ర నేత ఉప్పల ప్రవీణ్ కుమార్

# పేదల విద్యాభివృద్ధికి రిలయబుల్ ట్రస్ట్ సహకారం




**జగదేవపూర్: జూన్ 17(ప్రజాజ్యోతి)** నిరుపేద అనాథ పిల్లల విద్యాభివృద్ధికి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు రిలయబుల్ ట్రస్టు చేస్తున్న సేవ అభినందనీయమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ వి. ఆనంద్ తెలిపారు. సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలం ఎల్లాయిగూడలోని విజయలక్ష్మి మెమోరియల్ స్టోన్ బ్రిడ్జి స్కూల్ లో ఆశ్రయం పొందుతున్న 250 మంది విద్యార్థుల పోషణకు , విద్యాభ్యాసానికి రిలయబుల్ ట్రస్ట్ ద్వారా సమకూర్చిన రూ. ఆరు లక్షల విలువైన నిత్యవసర సరుకులు, పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు ఆట వస్తువులు, ఫ్యాన్లు దుస్తులు కుర్చీలు కార్పెట్లు తువాళ్లు తదితర వస్తువులను ఆయన చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం విద్యాదానం ఎంతో గొప్పవని అన్నారు. అన్నానికి అక్షరాస్యతకు దూరంగా ఉన్న నిరుపేదలను గుర్తించి వారి అభివృద్ధికి రిలయబుల్ ట్రస్టు సహాయం అందిస్తున్నందుకు అభినందించారు. మండల విద్యాధికారి సత్తయ్య మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమానికి, పాఠశాలల అభివృద్ధికి రిలయబుల్ ట్రస్ట్ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి మాట్లాడుతూ, అవసరంలో బాధలో ఉన్నవారిని ఆదుకుంటే వారికి సేవ చేస్తే దేవుడు ఎంతో సంతోషిస్తాడని, వారిపై కరుణ చూపిస్తాడని అన్నారు. తాను మరికొందరు మిత్రులు కలిసి రిలయబుల్ ట్రస్టు స్థాపించామని చెప్పారు. తాము సంపాదించిన దాంట్లో కొంత డబ్బును సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని వెల్లడించారు. కరోనా కల్లోల సమయంలో వేల మందికి ఆహార పొట్లాలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని చెప్పారు. ములుగు ప్రాంతంలో వరద బాధితులకు మంత్రి సీతక్కతో కలిసి సహాయ కార్యక్రమాలు చేపట్టామన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అనాథ మానసిక వికలాంగులకు నిత్యవసర సరుకులు అందించామని, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నోట్ బుక్స్ పుస్తకాలు ఆట వస్తువులు పెన్నులు బ్యాగులు పంపిణీ చేసి పేద పిల్లలు చదువుకునేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. దాతల సహకారాన్ని వినియోగించుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని, ఈ సహాయాన్ని గుర్తుంచుకొని భవిష్యత్తులో మీరు సైతం పదిమందికి సహాయపడాలని కోరారు. కార్యక్రమంలో స్టోన్ బ్రిడ్జ్ స్కూల్ వ్యవస్థాపకుడు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కాంగ్రెస్ తో సాధ్యం

**- కాంగ్రెస్ యూత్ రాష్ట్ర నేత ఉప్పల ప్రవీణ్ కుమార్**



**జగదేవపూర్: జూన్ 17 (ప్రజాజ్యోతి)** రైతు సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని కాంగ్రెస్ యూత్ రాష్ట్ర నేత ఉప్పల ప్రవీణ్ కుమార్ గుప్త పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం వానకాలం పంట పెట్టుబడికి రైతు భరోసా విడుదల చేయడం జరిగిందన్నారు. ఎకరానికి సంవత్సరానికి 12 వేల చొప్పున రెండుసార్లు రైతు భరోసా రైతులకు అందించడం జరుగుతుందన్నారు. రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. అలాగే రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్పు స్పింకర్లు అందించనున్నట్లు తెలిపారు. రైతు భరోసా రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వానకాలం పెట్టుబడికి రైతు భరోసా ఎంతో ఉపయోగపడుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతులను పట్టించుకున్న పాపన లేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన పని చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు అభివృద్ధి పనుల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు.

# అన్నదాతకు 'భరోసా'

-మొదటిపేజీ తరువాయి

రైతులకు కొత్తగా పట్టాలు వచ్చాయని, వారికి సైతం ఈ సీజన్‌లో రైతు భరోసా అందిస్తామని అధికారులు చెబుతున్నారు. కాగా గత ప్రభుత్వ హయాంలో వెంచర్లు, గుట్టలు, సాగుకు యోగ్యం కాని భూములకు సైతం రైతుబంధు కింద పెట్టుబడి సాయం అందించారని కాంగ్రెస్ ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు ఎన్ని ఎకరాలకు పెట్టుబడి సాయం ఇటస్తే బాగుంటుందని గతంలో జిల్లావ్యాప్తంగా రైతులతో సమావేశాలు నిర్వహించింది. దీంతో మెజార్టీ రైతులు 10 ఎకరాల వరకు పెట్టుబడి సాయం ఇవ్వాలని పేర్కొన్నారు. పట్టాలు ఉన్నప్పటికీ సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించి వాటికి పెట్టుబడి సాయం నిలిపివేసింది. అలాంటి భూములు జిల్లావ్యాప్తంగా 6,870 ఎకరాలు ఉన్నట్లు సంబంధిత ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

**2.72 లక్షల మంది రైతులకు సాయం**

ఈ వానాకాలం సీజన్‌లో 2,72,187 మంది రైతులకు రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందనుంది. గత రబీసీజన్‌లో 2,65,629 మంది రైతులకు గానూ రూ. 213.63 కోట్ల పెట్టుబడి సాయం అందించారు. కాగా అప్పటితో పోలిస్తే కొత్తగా 6,558 మంది రైతులకు పాస్ పుస్తకాలు వచ్చాయి. దీంతో ఈ సంఖ్య 2.72 లక్షలకు చేరుకుంది. ఇదిలాఉండగా జిల్లావ్యాప్తంగా 2,96,983 మంది రైతులు ఉండగా, రైతు భరోసా అందేది మాత్రం 2,72,187 మందికి మాత్రమే. మిగితా 24,796 మందికి భరోసా లేదు. వీరిలో చాలా మంది భూ స్వాములతో పాటు సాగుకు యోగ్యం కాని భూములు గల రైతులు ఉన్నట్లు తెలిసింది.

# షాద్ నగర్ రాజకీయంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

**షాద్ నగర్ :** రాష్ట్రాన్ని కుదిపేస్తున్న ఫోన్ టైపింగ్ వ్యవహారం షాద్ నగర్ పట్టణం రాజకీయానికి తగిలింది. బీజేపీ నాయకుడు విష్ణు వర్ధన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుండి టికెట్ ఆశించి, టికెట్ రాకపోవడంతో ఫార్వార్డ్ బ్లాక్ నుండి ఎన్నికల బరిలో దిగారు. ఎన్నికల అనంతరం తిరిగి బీజేపీ గూటికి చేరారు.విష్ణువర్ధన్ రెడ్డి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ... ఈనెల 14వ తేదీన తనకు జూబ్లీహిల్స్ పోలీసుల నుండి నోటీసు అందిందని, పోలీసు విచారణ జాబితాలో తన ఫోన్ నెంబర్ ఉందని, దీనిపై విచారించాలని పిలుపురాగా ఆ నోటీసు అందుకొని విచారణకు హాజరైనట్లు తెలిపారు. నవంబర్ 15 నుండి 30వ తేదీ వరకు సంబంధించిన మీ ఫోన్ డేటా వివరాలు తమ వద్ద ఉన్నాయని, అంతకు ముందు ఉన్న డేటా లేదని పోలీసులు విచారణలో చెప్పినట్లు తెలిపారు. తన నెంబర్ 9618567566 నెంబర్ ట్యాపింగ్ జరిగిందని పోలీసులు ధ్రువకరించినట్లు విష్ణువర్ధన్ రెడ్డి మీడియాకు తెలిపారు. ఆ మధ్య కాలంలోనే తనపై 8 ఎన్నికల కేసులు ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు కూడా విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ అంశంలో తన ఫోన్ ను చట్ట విరుద్ధంగా ట్యాపింగ్ చేసిన వారు ఎవరైనా సరే, ఎంత పెద్దలైనా సరే, ఏ పార్టీ వారు అయినా సరే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన గోప్యతను భంగపరిచే హక్కు ఎవరికీ లేదన్నారు.

# మాజీ ఎంపిటీసీ ఆత్మహత్యాయత్నం

రాజన్న సిరిసిల్ల : తంగళ్ళపల్లి మండలం అంకుశాపూర్ మాజీ ఎం.పి.టి.సి.కుంటయ్య ఆత్మహత్యాయత్నం చేసాడు. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తన భూమిని కబ్జాచేసి వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించాడు. వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైడ్ నోట్ రాసి వాట్సాప్ స్టేటస్ లో పెట్టి కుంటయ్యపురుగుల మందు తాగాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో లొకేషన్ ట్రేస్ చేసి అపస్మారక స్థితిలో ఉన్న కుంటయ్యను పోలీసులు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించిన రేగోడ్ ఎస్సై పోచయ్య



ప్రజా జ్యోతి రేగోడ్: సైబర్ నేరాలపై అవగాహన సదస్సును మెదక్ జిల్లా రేగోడు మండల పరిధిలోని ఆర్ ఇటిక్యాల గ్రామంలో మంగళవారం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలు చెప్పకూడదని ఓటీపీలు, కేవైసీ లింకులు, క్యూఆర్ కోడ్ మోసాలు కూడా జరుగుతున్నాయని వాట్సఅప్ డీపీ లతో కూడా జాగ్రత్తగా ఉండాలని పార్ట్ టైం ఫుల్ టైం పేరుతో ఉద్యోగాలలో పెట్టుబడి పెడితే పదింతలు ఇస్తారని మోసాలు మీకు బహుమతులు వస్తాయని చెబితే అలాంటి వాటికి ప్రలోభపడకుండా జాగ్రత్త పడాలని ఆన్లైన్లో షాపింగ్ చేస్తే బహుమతులు వస్తాయని, పోలీస్ స్టేషన్లో మీ పిల్లలపై కేసులు ఉన్నాయని ఫోన్లో గుర్తుతెలియని వ్యక్తులు వివరాలు అడిగితే నమ్మకూడదని, లోన్ యాప్ లలో మోసాల గురించి లోన్ రికవరీ మోసాలు గురించి ఐపీఎల్ బెట్టింగ్ లపై గ్రామస్తులకు సూచనలు ఇవ్వడం తెలియజేయడ జరిగింది ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఎమ్మార్వో దత్తారెడ్డి, మండల ఆర్ ఐ, రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు మరియు మహిళల చట్టాలపై అవగాహన కార్యక్రమం




**చేర్యాల,జూన్17(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణ కేంద్రంలోని పెద్దమ్మగడ్డ జిల్లా పరిషత్ హై స్కూల్లో చేర్యాల ప్రొబిషనరీ ఎస్ఐ సమత, హుస్నాబాద్ షీటీమ్ బృందం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు,మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐ సమత మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ రోజు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా మహిళల రక్షణ గురించి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే పోలీసులకు, షీటీమ్స్ ను కానీ సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బీమా కంపెనీల టెండర్లను వెంటనే రద్దు చేయాలి

- ఏఐటీయూసీ బీసీడబ్ల్యూయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె అశోక్
- లేబర్ కమిషనర్ ధర్నాలో చేర్యాల నాయకులు



**చేర్యాల జూన్ 17(ప్రజాజ్యోతి):** భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ప్రమాదవశాత్తు లేదా సహజ మరణం పొందినా క్లెయిమ్ చేసుకోవడానికి ప్రైవేట్ బీమా రంగానికి అప్పజెప్పాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ (టీవీస్ బీసీ డబ్ల్యూయూ) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాకు చేర్యాల ప్రాంత నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా అందె అశోక్ వారు మాట్లాడుతూ... భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో కోట్ల నిధులున్నా కార్మికులకు నిధులు మంజూరు చేయకుండా బీమా కంపెనీలకు అప్పజెప్పడం విచారకరమని అన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కార్మిక సంఘాల ప్రతినిధులతో కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీమా కంపెనీలకు అప్పజెప్పే టెండర్లను వెంటనే రద్దు చేయాలన్నారు. లేదంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# గ్రామ పంచాయతీ వ్యవస్థను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**కొమురవెల్లి,జూన్ 17, (ప్రజాజ్యోతి)** గ్రామ పంచాయతీలు అభివృద్ధి పనులు లేక పోవడంతో కుంటుపడిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్ విమర్శించారు. గ్రామ పంచాయతీ వ్యవస్థను అస్తవ్యస్తంగా మారిందని, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేస్తారు అని ఆయన ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు, మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు సరఫరా కూడా సక్రమంగా అందడం లేదని, నిధులు లేక పోవడంతో గ్రామంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తపాస్ పల్లి రిజర్వాయర్ లో నీటి సమస్య తీవ్రంగా ఏర్పడింది అని, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లకు డీజిల్ కు డబ్బులు లేక పోవడంతో ట్రాక్టర్ ద్వారా తడి, పొడి చెత్తను తొలగించడం లేదు అని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అన్ని గ్రామాల్లో క్రీడా మైదానాలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ దామాలు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. నేడు పల్లె ప్రకృతి వనలకు నీరు లేకపోవడంతో చెట్లు పెంపకం పూర్తిగా పాడైనంది అని తెలిపారు. అసలు గ్రామ పంచాయతీ ఖాతాల్లో ఒక పైసా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఒక రూపాయి కూడా గ్రామ పంచాయతీలకు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. ప్రజా పాలన అంటునే ప్రత్యేకాధికారి పాలనతో గ్రామాలు అస్తవ్యస్తంగా తయారైనయి అని, ఇలాగే ప్రత్యేకాధికారుల పాలన కొనసాగిస్తే గ్రామ పంచాయతీలకు కార్మికుల వేతనాలు, పైపుల లీకేజిల మరమ్మతులకు, నెల నెల విద్యుత్తు బకాయిలు చెల్లించాలేని పరిస్థితిలు ఏర్పాటు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్పీ నాయకులు రవి, చంద్రం, గజ్జె వెంకటేష్, ముక్కు బాబు, అజయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ ప్రొఫెసర్ కు గ్లోబల్ ఐకాన్ అవార్డు





**రాయపోల్ జూన్ 17 ప్రజా జ్యోతి :**మిట్టపల్లి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ గురుకుల కళాశాల ఇంగ్లిష్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కొర్వి వినయకళ గ్లోబల్ ఐకాన్ ఎక్సలెంట్ అవార్డు -2025 అందుకున్నారు. హైదరాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమం లో మాజీ కేంద్రమంత్రి డాక్టర్ వేణు గోపాల చారి, సీనియర్ జర్నలిస్ట్ శంకర్ నారాయణ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ లో అధ్యాపకురాలిగా పని చేస్తున్న వినయ కళ గతంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల స్పెషల్ ఆఫీసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ అలుమీని రిలేషన్స్ గా పని చేశారు. దానితో పాటు గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే విద్యార్థినిలకు కెరీర్ గైడెన్స్ ఇవ్వడం, బోధనలో నూతన పంథా అవలంభించడం ద్వారా అనేక మంది విద్యార్థినిలను తీర్చిదిద్ది ఉన్నత స్థానాలకు చేర్చారు. ఆమె చేస్తున్న సేవలకు గాను ఈ అవార్డు అందుకున్నారు. వినాయకళ ఈ అవార్డు అందుకోవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ వనజ, అధ్యాపకులు తదితరులు అభినందనలు తెలిపారు.

# రైతు భరోసా పథకంతో రైతన్నలు సంతోషం మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి



**తొగుట జూన్ 17 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి పాల్గొని ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెరుకు శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలందరికీ సమాన న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రైతులు ఎవరు అధైర్యపడవదని ప్రభుత్వం అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. అనంతరం రైతు వేదికలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, డైరెక్టర్ లకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిలివేరి రాంరెడ్డి,పాగాల కొండల్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,యెన్నం భూపాల్ రెడ్డి,మల్లయ్య, భూపాల్ రెడ్డి భారత్ తేజ,గంట రవీందర్, నర్సింలు, స్వామి,నరేష్,ప్రవీణ్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ లు బాలమల్లు, నాగరాజు, ప్రవీణ్, నర్సవ్వ, సంతోష్, రమేష్, ప్రభాకర్ రెడ్డి యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఏఐబిఎస్సెస్ జిల్లా అధ్యక్షుడిగా మరోసారి శ్రీనివాస్ నాయక్ నియామకం




**జహీరాబాద్, జూన్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )** అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ (ఏఐబిఎస్సెస్) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా మరోసారి పవార్ శ్రీనివాస్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మంగళవారం నాడు ఏఐబిఎస్సెస్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ శాసన మండలి సభ్యులు రాములు నాయక్ అన్నారు. అధ్యక్షుడిగా మూడేళ్ళ పాటు కొనసాగుతారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ గతంలో శ్రీనివాస్ నాయక్ చేసిన సేవలు, ఏఐబీఎస్సెస్ బలోపేతానికి చేసిన కృషిని గుర్తించి మరోసారి అవకాశం కల్పించామనిఈ దఫా కూడా మంచిగా కష్టపడి మంచి సేవలు అందించాలని, రాబోయే రోజుల్లో రాష్ట్రస్థాయి బాడీలో అవకాశం కల్పిస్తామని అన్నారు. ఈ సందర్భంగా రెడవసారి జిల్లా అధ్యక్షుడిగా నియమకపత్రం అందుకున్న పవార్ శ్రీనివాస్ నాయక్ కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్ మరియు అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ నాయ కత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. భవిషత్తులో అందరిని సమన్వయంతో ముందుకు వెళ్లి బంజారా జాతిని సంఘటితం చేస్తూ వారి ప్రయోజనాల కోసం అహర్నిశలు కృషి చేస్తామని, నా నియామకానికి సహకరించిన జహీరాబాద్ నియోజకవర్గ, సంగారెడ్డి జిల్లా బంజారాలకు ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసు నాయక్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, రవీందర్ చవాన్, మాజీ ఆర్మీ అధికారి రాం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

అంగన్వాడి టీచర్ సుల్తానా



**రాయపోల్/ దౌల్తాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి** అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించామని అంగన్వాడి టీచర్ మహమ్మద్ సుల్తాన అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రం-3 లో అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోషక పదార్థాలను ఉచితంగా చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందన్నారు.చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తూ, ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాడిబాటలో భాగంగా టీచర్లు రెండున్నర నుంచి ఐదేళ్లలోపు చిన్నారులను గుర్తించి వారిని అంగన్వాడి కేంద్రాలకు పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా పెంటమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందడమే లక్ష్యం

-డిపిఎం విద్యాసాగర్.



**రాయపోల్ జూన్ 17ప్రజా జ్యోతి** మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని డిపిఎం విద్యాసాగర్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం ఐకెపి కార్యాలయంలో మహిళా సంఘాల పతాధికారులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సంఘం అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారులకు బైలా ప్రకారము ఎన్నుకోబడిన గ్రామ సంఘం పతాధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణలో సంఘాల పర్యవేక్షణ, బుక్స్ వెరిఫికేషన్, చిన్న సంఘాల పనితీరు, గ్రామ సంఘాల పనితీరు, పర్యవేక్షణ మరియు ప్రతి ప్రతి మహిళా సభ్యురాలను కోటీశ్వరులుగా చేసే దిశలో అందరూ సంఘంలో తమ యొక్క ఆదాయ, వేయాలను పెంచుకోవాలని అలాగే ఎలాంటి అక్రమాలు జరగకుండా గ్రామ సంఘం అధ్యక్షురాలు చర్య తీసుకోవాలన్నారు. మహిళ శక్తి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని, మహిళ సమాఖ్యలకు, మహిళలకు చేసే అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిగా శిక్షణలో వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సీనియర్ సిఆర్పిలు జయలక్ష్మి, ఎలిజాబత్, ఏపీఎం కిషన్, ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి, సీసీలు కిష్టయ్య, రవీందర్, రాజేశ్వరరావు, ప్రవీణ్, కంప్యూటర్ ఆపరేటర్ రేఖ, వివో ఏలు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**కల్హే ర్. 17.జూన్.ట ప్రజా జ్యోతి.ఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో తెలంగాణ రాష్ట్ర యువ నాయకుడు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి. రైతుల కు పంట పెట్టుబడి సాయం కొరకు వర్షాకాలం పంటలపెట్టుబడి కోసం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించిన వెంటనే ఒకే ఒక బటన్నొక్కి రైతుల ఖాతాలో జమ చేస్తున్నారు .మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం,ప్రజాప్రభుత్వం గా నిరూపించడం జరిగింది. ప్రతి రైతుల ఖాతాల్లో 9రోజులపాటు జామకనున్నాయి. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం 9వేల కోట్ల రూపాయలు ఇప్పటికే విడుదల చేసింది . రైతు భరోసా డబ్బులను రైతులు సద్వినియోగం చేసుకోగలరు. ఈ సందర్భంగా నాయకులూ, రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రైతు భరోసా డబ్బులను విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి. ఏ. రేవంత్ రెడ్డి కీ ధన్యవాదాలు తెలుపుతూ మండల కేంద్రమైన కల్హే ర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు బూర్గుల పోచయ్య ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది . గ్రామ మాజీ సర్పంచ్ పుష్ప శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ సయ్యద్ ఫయ్యూమ్, మండల సీనియర్ నాయకుకు జి. దేవదాస్, మాజీ సొసైటీ చైర్మన్ మైపాల్ రెడ్డి , సత్యా గౌడ్, రవీందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, సంగమేశ్వర రెడ్డి, మాసాన్ పల్లి యువ నాయకుడు గోపాల్, పిట్ల. శంకర్, రవీందర్, అనిల్, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**తొగుట జూన్ 17 ప్రజా (జ్యోతి ):** సైబర్ నేరాల పట్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తొగుట ఎస్సై రవికాంత్ రావు తెలిపారు.తొగుట మండలంలోని తుక్కాపూర్ గ్రామం లో సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడపి, ప్రమాదాలకు గురికా వద్దని వాహనదారులకు హెచ్చరించారు.గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ప్రమాదాలను నివారించడంలో సహకరించాలని తెలిపారు.మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలను అప్పగించరాదని హెచ్చరించారు.గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన వెంటనే పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 100 కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.రైతులకు నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే సమాచారం అందించాలని గ్రామస్తులకు సూచించారు.

# బల్దియా అభివృద్ధికి ప్రతిపాదన సిద్ధం చేయండి





జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి )17 జూన్ :** మెదక్ మున్సిపాలిటీ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక ద్వారా ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో చిల్డ్రన్స్ పార్క్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఏరియా, వివిధ వార్డులను కలెక్టర్ విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కృషితో మున్సిపాలిటీ అభివృద్ధికి సీడీ ఎమ్ ఈ గ్రాంట్ ద్వారా భారీ ఎత్తున నిదులు మంజూరు చేయడానికి ,మేజర్ రోడ్స్, డ్రైన్స్, నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయమని చేపడంతో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. ప్రాధాన్యత అంశాలను పరిగణలోకి తీసుకుని అవసరమైన ప్రాంతాలలో ప్రజలకు ఉపయోగకరంగా ఉండేవిధంగా వీటికి సంబంధించి ప్రతిపాదనలో సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మరలా ఒకసారి మ్యాప్ ద్వారా అభివృద్ధి పనుల ప్రతిపాదనకు సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తద్వారా తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డి. ఈ ఏ. ఈ నితిన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఛత్రపతి ని పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**రాయపోల్ జూన్ 17 ప్రజా జ్యోతి** రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన ఏఎంసి మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మానంజిగారి మల్లేశం కుమారుడు ఛత్రపతి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రస్తుతం సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మంగళవారం యశోద ఆసుపత్రికి వెళ్లి చత్రపతిని పరామర్శించాడు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యుల సలహా మేరకు చికిత్స అందించాలని పూర్తిగా ఆరోగ్యం కోరుకునేంతవరకు విశ్రాంతి తీసుకోవాలని, ధైర్యంగా ఉండాలని



మల్లేశంకు సూచించారు.

# రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి

**-మండల వ్యవసాయ అధికారి నరేష్.**

**రాయపోల్ జూన్ 17 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కోసం అందించే రైతు భరోసా పథకం 2025 వానకాలం పెట్టుబడి సాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని రాయపోల్ మండల వ్యసాయాధికారి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గతంలో రైతు భరోసా అందని రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకొవాలన్నారు. 05.06.2025 వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు 20.06.2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. గతంలో రైతు భరోసా పథకం పొందిన, నమోదు ఆయన రైతులు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. కొత్తగా పట్టాదారు పాస్ బుక్ వచ్చిన రైతులు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ , బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ పత్రాలను దరఖాస్తు ఫారంతో జత చేసి వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు.



## మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డికి ఘనంగా సన్మానం



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 17:** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డిని బుధవారం నాడు హైదరాబాద్ నగరంలోని ఆయన నివాసంలో ఆయనను కలిసిన నియోజకవర్గంలోని పలు మండలాలు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు,నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా మదన్ రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.మదన్ రెడ్డి ని కలిసిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు శేష సాయి రెడ్డి, కమలా పూల్ సింగ్,కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,చిన్నంరెడ్డి,చిలుముల విక్రం రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్, జంగం వెంకటేష్,బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్.కొడకంచి శ్రీనివాస్ గౌడ్,మంతూరి రమేష్ గౌడ్,ఉష గౌని శంకర్ గౌడ్,కుమ్మరి నాగరాజు, బండారి సాయి కిరణ్ తదితరులు ఉన్నారు.

## జూలై నెల నుండి స్పెషల్ డ్రైవ్

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) 17 జూన్ :** జూలై నెల నుండి ఆధార్ నమోదు, జనన ధ్రువీకరణ పత్రం మంజూరికి సంబంధించి స్పెషల్ డ్రైవ్ ద్వారా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయ వీడియో సమావేశ హాల్ నందు జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ డి ఎల్ ఎమ్మెల్సి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్.డిఆర్ఓ భుజంగరావు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో ఆధార్ యొక్క ప్రాముఖ్య తను ఆయన వివరించారు నమోదు ప్రక్రియలో ఎదుర్కొంటున్న లోపాలు, ఆధార్ ధృవీకరణ మొదలైన వివిధ సమస్యలను సమావేశంలో చర్చించారు. అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు సంబంధించి ఆధార్ ఎన్రోల్మెంట్ కాని వారి వివరాలను తయారు చేయాలని, జూలై నెల నుండి స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆధార్ ఎన్రోల్మెంట్, బర్త్ సర్టిఫికెట్ సంబంధించి సమగ్ర ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, సంక్షేమ అధికారి హైమావతిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీరామ్, డిపిఓ యాదయ్య, పోస్టల్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లు ఆమోదం తర్వాతే ఎన్నికలు

**బిసి లకు 42 శాతం ఇవ్వకుండా కాంగ్రెస్ కుట్ర**

**జులై 7 రాష్ట్ర వ్యాప్తంగా రైలు రోకో**

**బిసి బిల్లు కోసం రఘు నందన్ రావు చేసిందేమిటి..**

**మెదక్ రౌండ్ టేబుల్ సమావేశంలో**

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపు**



**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 17 :** బీసీ బిల్లు పార్లమెంట్ లో పెట్టీ 42 శాతం రిజర్వేషన్లు కలిపించేంత వరకు జాగృతి, పూలే యునైటెడ్ ఫ్రంట్, బీసీ సంఘాలు ఐక్యంగా కేంద్రపాలకులు స్పందించే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామని అందులో భాగంగా జూలై 17 న రాష్ట్రవ్యాప్తంగా రైలు రోకో నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించినట్లు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. స్థానిక ఫంక్షన్ హాల్లో మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల బీసీ సంఘాలు, జాగృతి, పూలే యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరై మాట్లాడారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కవిత ఆరోపించారు. బిల్లు ఆమోదం తరువాతే ఎన్నికలు బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి తేవడానికి తెలంగాణ ఉద్యమ సమయంలో వంటా వార్పు, రైలు రోకో తదితర ఉద్యమాలు నిర్వహించిన మాదిరిగా బీసీ కులాలను అన్నింటిని కలుపుకొని జాగృతి పూలే యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించి బీసీ లను జాగృత పరుస్తామని చెప్పారు. కేంద్రంలో బీసీ బిల్లు ఆమోదం పొందిన తరువాతనే ఎంపీపీ జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని లేకుంటే జరగనివ్వనని కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీ విద్యార్థులు, మహిళలు, ఈ ఉద్యమంలో పెద్ద ఎత్తున కలిసి రావాలని కల్వకుంట్ల కవిత పిలుపు నిచ్చారు. తెలంగాణ జాగృతి, పూలే యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఒత్తిడి తోనే అసెంబ్లీలో మూడు బీసీ బిల్లులు పెట్టిందన్నారు. వార్డు మెంబర్లు, సర్పంచ్లు కానీ అనేక కులాలు ఉన్నాయని అన్నారు. రాజకీయ అవకాశాల్లో బీసీ మహిళల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. మహిళా రిజర్వేషన్లో బిసి కోటా ఉండాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బీసీ రౌండ్ టేబుల్ సమావేశం రాజకీయ వేదిక కాదని ఇది మానవ హక్కుల వేదిక అని కవిత అభివర్ణించారు. రఘునందందన్ రావును బీసీ బిల్లు కోసం ప్రశ్నించండి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లును ఎందుకు ఆమోదించడం లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని కవిత కోరారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు బీసీ బిల్లు కోసం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఒక్కరోజు ఆయన పార్లమెంట్ లో అడుగలేదని నిప్పులు చెరిగారు. కులగణన వివరాలను కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీల వారిగా ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ బి. శంకర్, సంపత్ గౌడ్, కూచన్ పల్లి రమేష్ గౌడ్,స్వామి,వీరన్న, చాకలి స్వామి,తదితరులు మాట్లాడారు. ఈ సమావేశానికి మెదక్,సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల బీసీ నాయకులు,జాగృతి, పూలే యునైటెడ్ ఫ్రంట్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కవితను కలవని బిఆర్ఎస్ నేతలు హాజరుకాని బీసీ నేతలు మెదక్ ఉమ్మడి జిల్లా లోని బి ఆర్ ఎస్ పార్టీ నేతలు కానీ, ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, చింతా ప్రభాకర్, మాణిక్య రావ్ సహా మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్, బీసీ నేతలు కానీ ఎవ్వరు కవిత పెట్టిన బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనలేదు. కనీసం ఆ పార్టీ బీసీ నేతలు సహితం హాజరు కాలేదు. కవిత వల్ల గతంలో పదవులు పొందిన నేతలు సహితం దూరంగా ఉండడం చర్చనీయాం శంగా మారింది.

## కొండాపూర్ మల్టీ లెవల్ ఫ్లై ఓవర్‌ను పరిశీలించిన జీహెచ్ఎంసి కమిషనర్

**హైదరాబాద్ :** గచ్చిబౌలి ఓఆర్ఆర్ నుంచి టూ కొండాపూర్ మల్టీ లెవల్ ఫ్లైఓవర్ త్వరలో అందుబాటులోకి రానుంది. ఆ పనులను జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ మంగళవారం పరిశీలించారు. త్వరలో ఈ ఫ్లైఓవర్ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. జీహెచ్ంఎసి 178 కోట్ల రూపాయలతో ఫ్లైఓవర్ నిర్మాణం చేసింది. 1.2 కిలోమీటర్ల పొడవు. 24 మీటర్ల వెడల్పు. ఆరు లేన్ల తో ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే గచ్చిబౌలి ప్రాంతం లో ఉన్న రెండు ఫ్లైఓవర్లపై నిర్మించిన థర్డ్ లెవెల్ ఫ్లైఓవర్ ఇది. ఓఆర్ఆర్ నుండి కొండాపూర్, హఫీజ్ పేట్ మార్గాల్లో వెళ్లే వాహనాలకు రాకపోకలు ఈజీ కానున్నాయి. ఫ్లైఓవర్ ద్వారా హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కు కనెక్టివిటీ మెరుగయింది. కొండాపూర్ నుంచి ఎయిర్ పోర్ట్ కు వెళ్ళే వారికి గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ చిక్కులు లేకుండా ఫ్లైఓవర్ పై నుంచి జర్నీ సులభం కానుంది..

## రేషన్ షాపుల ముందు నిరుపేదల పడికాపులు

**రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రేషన్ షాప్ ల వద్ద నిరుపేదలు ఇబ్బందులు పడి కాపులు కా స్తున్నారు. మూడు నెలల రేషన్ బియ్యం కోసం ఉదయం 6 గంటల నుండి కాళీ బస్తాలు క్యూ లైన్ లో పెట్టి బియ్యం కోసం ఎదురు చూపులు చూస్తున్నారు.

## ట్రాక్టర్‌పై విన్యాసాలు.. హడలేత్తిన వాహనదారులు

## కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు

**గద్వాల :** ట్రాక్టర్ పై ఓ యువకుడు సినిమా స్టైల్ లో స్టంట్ చేసాడు. దాంతో రహదారిపై వెళ్తున్న వాహనదారులు హడలిపోయారు. జాతీయ రహదారి 44 పై విన్యాసాలు చేస్తూ అందరిని హడలెత్తించి భయభ్రాంతులకు గురి చేశాడు. జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు నుండి ఉండవల్లి మండల పరిధిలోని జాతీయ రహదారిపై యువకుడు ట్రాక్టర్ పై సాఫీగా పడుకొని డ్రైవింగ్ చేసుకుంటూ పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. జాతీయ రహదారిపై వందల వాహనాలు హై స్పీడ్ తో పరుగులు పెడుతూ ఉంటాయి.. ఈ క్రమంలో ఈ యువకుడు ట్రాక్టర్ పై సాఫీగా పడుకొని డ్రైవింగ్ చేయడంతో పలువురు విడిని సెల్ఫోన్లో చిత్రీకరించారు. జాతీయ రహదారిపై ప్రతిరోజు ఏదో ఒక చోట యాక్సిడెంట్లు జరుగుతూ ఉంటాయి. ఇలాంటి యువకులు చేసే స్టంట్ల వల్ల పలువురు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఈ ట్రాక్టర్ సంబంధించిన యువకుడు ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామం చెందిన వ్యక్తి...ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు సీరియస్ గా తీసుకొని ఆ వ్యక్తిని వెను వెంటనే మానవపాడు స్టేషన్ కు పట్టుకొచ్చారు. పుల్లూరు గ్రామానికి చెందిన రామకృష్ణగా గుర్తించారు..

## ఇందిరా గాంధీ స్టేడియంలో ఈనెల 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**యోగ డే పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్**




**మెదక్ (ప్రజాజ్యోతి )జూన్ 17 :** జిల్లాలో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆయుష్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్ సంయుక్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ చాంబర్లో ఇంటర్నేషనల్ యోగ డే పోస్టర్ను కలెక్టర్ సంబంధిత ఆయుష్ డాక్టర్లు, డిఎంహెచ్వో శ్రీరాం తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21 తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్ యోగా సాధన సమితి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జూన్ 21 శనివారం ఉదయం 6.30 గంటలకు యోగా కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు తెలిపారు.. అదే రోజు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో యోగ డే కార్యక్రమాన్ని నిర్వహించా లన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆపరేషన్ సింధూర్ ఆర్మీ జవాన్ కు ఘనంగా సన్మానం

**ుదేశ రక్షణ కోసమే ఆర్మీలో చేరా ,,ఆర్మీ జవాన్ మధుసూదన్ రెడ్డి....**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 17:** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇటీవల ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని స్వగ్రామానికి వచ్చిన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పెద్ద గొట్టిముక్కల గ్రామానికి చెందిన సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి కి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆర్మీ జవాన్ మధుసూదన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్మీ జవాన్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తాను ఈ గ్రామంలో పుట్టి దేశ రక్షణ కోసం ఆర్మీ సైన్యంలో చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ లో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా నని ఆయన అన్నారు. నేటి యువత కూడా పట్టుదలతో ముందుకు వెళ్తే అనుకున్నది తప్పకుండా సాధిస్తారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొన్న ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని అమరులైన వీర జవాన్లకు ఆర్మీ జవాన్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఆధ్వర్యంలో గ్రామస్తులు యువకులు,విద్యార్థులు నివాళు లర్పించడం జరిగింది. భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.